
the timbaktu collective
life, we celebrate you

## టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 35 పుటలు : 24 మే - జూన్ 2026



ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

చిగురు

పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
8374843284





కె. దీక్ష , ఆరో తరగతి

## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :











ముద్రణ: బి.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.



లోహిత్ కృష్ణ, 9వ తరగతి, మర్రి చెట్టు బాలల సంఘం, బసంపల్లి

## సంపాదకీయం

వర్షాకాలం మనకు ఎంతో ఆనందాన్ని కలిగించే ఋతువు. ఎండల తర్వాత వచ్చే చల్లని వర్షాలు ప్రకృతికి కొత్త అందాన్ని ఇస్తాయి. చెట్లు, మొక్కలు పచ్చగా మారి పరిసరాలను ఆహ్లాదకరంగా చేస్తాయి.

రైతులకు వర్షాకాలం ఎంతో ముఖ్యమైనది, ఎందుకంటే పంటలు బాగా పెరగడానికి వర్షపు నీరు అవసరం.

వర్షంలో ఆడుకోవడం ఇష్టపడతారు. అయితే వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి, బయట నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమల వల్ల వచ్చే వ్యాధుల నుంచి జాగ్రత్తపడాలి.

వర్షం మన జీవనానికి ఎంతో అవసరం. కాబట్టి నీటిని వృథా చేయకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వర్షాకాలాన్ని ఆనందంగా గడుపుతూ ప్రకృతిని ప్రేమిద్దాం.

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

the timbaktu collective

life, we celebrate you

# ఇది నా పుస్తకం

నా పేరు:.......................................

తరగతి:.......................................

బాలల సంఘం:...............................

గ్రామం:.......................................

మండలం:...................................



బి. గౌతమి, 9వ తరగతి, తెనాలిరామకృష్ణబాలల సంఘం, దొడగట్ట

# ఇందులో


1. గుణింతాలతో కథ : సంతోషం..................05
2. సూక్తులు - పొడుపు కథలు,సామెతలు.......06
3. మేము రాసిన కథ:చదువు ....................07
4. గేయాలు..........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.....................09





యం.గణేష్, 8వ తరగతి,తిమ్మాపురం.


6. బాలసాహిత్యం.....................................10
7. జనరల్ నాలెడ్జ్ , జోకులు........................11
8. పిల్లల కథలు.......................................12
9. చిరిగిన గాలిపటం.................................14
10. పాట- పువ్వా ల్లో పువ్వులై ....................15




జి.భవ్యహాసిని,7వ తరగతి ,దుద్దేబండ
జాజిపువ్వు బాలల సంఘం



వైష్ణవి. 8వ తరగతి,
గోపల్ కృష్ణ గోఖలే బాలల సంఘం



సాయి తనీష్,9వ తరగతి.
వెంకటం పల్లి , సి.కే. పల్లి మండలం


11. కథకు బొమ్మ:10 రూపాయలు................16
12. ఊహావిహారం ................................17
13. ఇంగ్లీష్-తెలుగు కథ..........................18
14. లాజికల్ రీజనింగ్.............................19
15. ఇంగ్లీష్ - వింగ్లీష్.....చిన్నకథ...............20

16. నేను గీసిన చిత్రం............................21
17. నేను గీసిన చిత్రం............................22
18. పావని ........................................23
19. పిల్లల బొమ్మలు..............................24




దేవి.

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

ఏ
- నుగు ________
- డు ________
- కం ________
- కాంతం ________
- ట ________

సం
- భవం ________
- రక్షణ ________
- సారం ________
- ఘం ________

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

సంపద సంచారం

---------------------------------
---------------------------------
---------------------------------
---------------------------------

సందడి సందేశం

---------------------------------
---------------------------------
---------------------------------
---------------------------------

సందేహం సంభాషణ

---------------------------------
---------------------------------
---------------------------------
---------------------------------



# సంతోషం



ఒక నాడు అడవిలో ఒక ఏనుగు బురదలో పడింది.అది బయటకు రావాలి అని అరచింది.



ఒక చిలుక అది చూసింది. ఆ చిలుక తన తోటి జంతువులను పిలిచింది. అవి వేగంగా పోయి తాడు, ఆకు తీగలు తీసుకురాగా అడవిలోని జంతువులు కలసి ఏనుగును బయటకు లాగాయి.



ఏనుగు బయటకు రాగానే అందరివైపు చూసి, వారు చేసిన సహాయానికి చాలా ఆనందంతో వందనం చేసింది.

తరువాత చిలుకతో "నీవు నాకు బాగా సాయం చేసావు" అని అనింది.



చిలుక ఏనుగుతో "అవసరం అయిన వారికి సహాయం చేయడంలో చాలా సంతోషం దాగివుంది. ఆ సంతోషం నేను పొందాను." అనెను.

1.ఒడ్డు పొడవు తెలియదు చూస్తే కనబడుతుంది పట్టుకోతే చేతికి దొరకదు ఏమిటది?

2. తల నుండి పొగ వదులుతుంది భూతం కాదు కన్నులు ఎర్ర గ ఉంటాయి పాకుతుంది కానీ పాముకాదు ఏమిటది.

3. ఇంతింతే ఉంటుంది ఇల్లంతా గుళ్ళ చేస్తుంది.

4. తనను తను మింగి మాయమవుతుంది.

5. మనిషి కాదు కానీ మాట్లాడగలడు పాటగాడు కాదు కానీ పాడగలడు కథలు. చెప్తాడు కానీ ఉపాధ్యాయుడు కాడు.

6. కుంటలో జన్మించి గుడిసెలో జీవించి సంతలో నిలబడి పంక్తిలో వాలింది .

7. చేతికి అందదు కంటికి దొరకదు ముక్కుకు మాత్రం అందుతుంది ఏమిటది.

8. ఉద్యోగం లేదు సద్యో గం లేదు ఊరంతా వ్యాపకమే ఏమిటది.

9. ఈకలు లేని కోడి ఇల్లు ఎక్కింది.

10. అద్దంకి చేలో హంసలేసింది కానీ పైకి ఎగరలేదు.

11. ఎనిమిది చేతిలో ఉంటాయి కానీ ఒకటే కాలు ఉంటుది.

12. చిటపట చినుకులు చిటారు చినుకులు ఎంత కురిచినా వరదలు రావు.

కె.మానస ఏడవ తరగతి చిన్న పల్లి
డి.నందిని , రోద్దం, వాలంటీర్
యు.కుసుమ 8వ తరగతి
యం కొత్తపల్లి ,తెలుగు తల్లి బాలల సంఘం

# సామెతలు

1 . మోసం చేసేవారికి మిత్రులు ఎక్కువ
సాయం చేసే వారికి శత్రువులు ఎక్కువ

2. కారం కారం కావాలి అంటే
పళ్లెంలోకి పరమాన్నం ఎలా వస్తుంది

3. దున్నపోతు ఈనింది అంటే
దూడను కట్టే యమాన్న

4. నిజం గడప దాటిలోపు అబద్ధం ఊరు
మొత్తం తిరిగి వస్తుంది


5. కంచిలో చేయబోయే దొంగతనానికి
కాశీ నుండే వంగి వంగి వచ్చాడంట

6. అమాయకులకి అక్షింతలు ఇస్తే
అవతలకి వెళ్లి నోట్లో వేసుకున్నారట





జవాబులు 1.పొగ 2.రైలు 3.చెదపురుగు 4.కొవ్వొత్తి 5.రేడియో 6.చాప 7.వాసన 8.కుక్క 9.సొరకాయ 10.పుట్టగొడుగు 11.గొడుగు , 12కన్నీరు.



# చదువు

ఒక గ్రామంలో రామయ్య, లింగమ్మ అనే దంపతులు ఉండేవారు. వారికి రవి అనే ఒక కొడుకు ఉండేవాడు. వాళ్లకు చిన్న అంగడి (దుకాణం) ఉండేది. రవికి ఒక సైకిల్ కూడా ఉండేది.

ఒకరోజు రవి తన అమ్మ దగ్గరకు వెళ్లి, "అమ్మా! నేను ఇకపై బడికి వెళ్లను" అని చెప్పాడు.

లింగమ్మ మొదట ఆశ్చర్యపోయినా, "సరే" అంది. అలా రవి చదువు మానేశాడు. ఎందుకంటే అతనికి చదువుకోవడం అంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు.

చదువు మానేసిన తర్వాత, రవి తన తల్లిదండ్రులతో కలిసి అంగడిలో పని చేయడం మొదలుపెట్టాడు. ఇది చూసిన గ్రామస్థులు రవి తల్లి దండ్రులను మందలించారు.

కొందరు రవిని పిలిచి, "బాబూ! చదువు చాలా ముఖ్యం. బాగా చదువుకుంటేనే జీవితంలో ఎదుగుతావు" అని చెప్పారు.

రవి వారి మాటలను పట్టించుకోలేదు. రోజంతా అంగడిలోనే పని చేస్తూ ఉండేవాడు.
ఒకరోజు రామయ్య, లింగమ్మ పనిమీద పక్క గ్రామానికి వెళ్లాల్సి వచ్చింది.

అంగడిని రవి ఒక్కడే చూసుకోవాల్సి వచ్చింది. కస్టమర్లకు సరుకులు ఇవ్వడం, డబ్బులు తీసుకోవడం, వస్తువులు సర్దడం అన్నీ ఒక్కడే చేయాల్సి రావడంతో రవి చాలా అలసిపోయాడు.

అప్పుడే అతని స్నేహితుడు అక్కడికి వచ్చాడు.రవిని చూసి,"రవీ! ఇలా చిన్నప్పటి నుంచే పని చేస్తూ ఉంటే నీ భవిష్యత్తు ఎలా ఉంటుంది? చదువుకుంటే మంచి ఉద్యోగం సంపాదించగలవు లేదా అంగడినే బాగా నడిపి జీవితంలో ఉన్నత స్థాయికి చేరగలవు. నీవు సమాజంలో గౌరవం పొందగలవు.
ఇప్పటికైనా ఆలస్యం కాలేదు. మళ్లీ బడికి వెళ్లి చదువుకో" అని ప్రేమగా చెప్పాడు.



స్నేహితుడి మాటలు రవి మనసుకు తాకాయి. అతను తన తప్పు తెలుసు కున్నాడు. చదువు ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నాడు. మరుసటి రోజే తిరిగి బడికి వెళ్లి బాగా చదవాలని నిర్ణయించుకున్నాడు.

రచన : జి. స్రవంతి,6వ తరగతి,
న్యాయమద్దెల , నేతాజీ బాలల సంఘం.

# గొబ్బిళ్ళో గొబ్బిళ్ళో



గొబ్బిళ్ళో గొబ్బిళ్ళో
గొబ్బిళ్ళో చందమామ ఓ చందమామ!

విత్తు విత్తు నాటారంట
ఏం విత్తు నాటారంట?
రాజుగారి తోటలో జామి విత్తు నాటారంట
అవునంట అక్కలారా చంద్రగిరి భామలారా!

పువ్వు పువ్వు పూసిందంట
ఏం పువ్వు పూసిందంట?
రాజుగారి తోటలో జామి పువ్వు పూసిందంట
అవునంట అక్కలారా చంద్రగిరి భామలారా!

పండు పండు పండిందంట
ఏం పండు పండిందంట?
రాజుగారి తోటలో జామి పండు పండిందంట
అవునంట అక్కలారా చంద్రగిరి భామలారా!

సేకరణ: ఆదినరాయ్మమ్మ




# ప్రతిజ్ఞ


ఇంటా బయటా ఒకటే తంటా
దోమల బాధా పడలేమంటా
రోగం రొచ్చు వచ్చునంటా
చిన్నా పెద్దా చస్తారంటా
అందుకే మనమూ ప్రతిజ్ఞ చేద్దాం
చెత్తా చెదారం దూరం వేద్దాం
పరిసరాలను శుభ్రం చేద్దాం
ఈగా దోమా తరిమే వేద్దాం
హాయిగా నవ్వుతూ ఉండాలంటా

రచన : డా. ఎం.హరి కిషన్



కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!





# పదవినోదం



| | | | | |
|---|---|---|---|---|
| 1 చి | | 2 క | ■ | ■ |
| | ■ | 3 మ | | 4 త |
| 5 తా | 6 బూ | | ■ | |
| ■ | | ■ | 7 చె | |
| 8 ము | | | | ■ |

**ఆధారాలు**

**అడ్డము:**

1.మాట్లాడే పక్షి 3

3.బట్టలుఉతికిన తరువాత --- పెడతారు. 3

5.ఆకు వక్క సున్నం కలిపి వేసుకునే దాన్ని ఏమంటారు ఇందులో సున్నా లోపించింది.3

7.చెక్క వస్తువులకు పట్టే పురుగు 2

8.సంతోషం మరో విధంగా తిరగబడింది 4

**నిలువు:**

1. రామ్ చరణ్ మొదటి సినిమా చివరి అక్షరంసాగింది 3

2. భారత దేశ జాతీయ పుష్పం 3

4.పువ్వులపై మకరందాన్ని తాగేదిమొదటి అక్షరం కొమ్ము లోపించింది 3

6.కట్టెలు కాల్చిన తరువాత చివరికిమిగిలే ధూళిని ఏమంటారు 3

7.మనం వినడానికి ఉపయోగించేది. 2

రచన: అలివేలమ్మ, చిగురు .

## పద్యం – భావం

వేమన పద్యం:

అల్పుడెపుడు పలుకు నాడంబరముగాను
సజ్జనుడు పలుకు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
విశ్వదాభిరామ వినుర వేమ.

### సరళమైన భావం

తక్కువ జ్ఞానం ఉన్నవారు ఎక్కువగా గొప్పలు చెప్పుకుంటారు. మంచి గుణాలు ఉన్నవారు మాత్రం మృదువుగా, వినయంగా మాట్లాడుతారు. కంచు పాత్ర పెద్ద శబ్దం చేస్తుంది, కానీ బంగారం అంత శబ్దం చేయదు. అలాగే నిజమైన గొప్పవారు ఆడంబరంగా ప్రవర్తించరు.

ముఖ్యంగా వినయంగా ఉండాలి, గొప్పలు చెప్పుకోకూడదు. మంచి గుణాలు మన మాటల్లో, పనుల్లో కనిపించాలి.

## జోక్

పెన్సిల్: "నేను చాలా అలసిపోయాను!"

రబ్బరు: "ఎందుకు?"

పెన్సిల్: "రోజంతా రాస్తుంటాను!"

రబ్బరు: "నేనైతే నువ్వు రాసిన తప్పులు తుడిసి, తుడిసి అలసిపోయాను !"




గీతిక, 7వ తరగతి, మరువ పల్లి, రుద్రం దేవీ బాలల సంఘం.

## గేయం

పచ్చగుంది చెట్టు
చెట్టు ముందు ఎద్దు
ఎద్దుకుంది కొమ్ము
కొమ్ము మీద కోకిల
కోకిల నోట పాట
పాట ఎంతో తీయగ
వింటూ ఉంటే హాయిగ
మనసు నిండే ఆనందంగ

the timbaktu collective
life, we celebrate you

జనరల్ నాలెడ్జ్ తెలుసుకుందాం! నేర్చుకుందాం!
జీవనాన్ని సులభతరం చేసుకుందాం!

# తెలుసుకుందాం ..

జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అతిపెద్ద జంతువు ఏది?
2. ఇంద్రధనుస్సులో మొత్తం ఎన్ని రంగులు ఉంటాయి?
3. భూమికి సహజ ఉపగ్రహం ఏది?
4. ప్రపంచంలోనే అతిపెద్ద మహాసముద్రం ఏది?
5. "కంప్యూటర్ పితామహుడు "గా ఎవరిని పిలుస్తారు?
6. నీరు ఏ ఉష్ణోగ్రత వద్ద మరిగుతుంది?
7. భారతదేశ జాతీయ జెండాలో ఎన్ని రంగులు ఉన్నాయి?
8. ప్రపంచంలోనే ఎత్తైన పర్వతం ఏది?
9. భారతదేశ జాతీయ గీతం పేరు ఏమిటి?
10. సౌర కుటుంబంలో అతిపెద్ద గ్రహం ఏది?
11. తేనెను తయారు చేసే కీటకం ఏది?
12. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
13. భారతదేశ మొదటి రాష్ట్రపతి ఎవరు?
14. "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని ఎవరిని పిలుస్తారు?

జవాబులు : 1. నీలి తిమింగలం 2. ఏడు రంగులు 3.చంద్రుడు 4.పసిఫిక్ మహాసముద్రం 5.చార్లెస్ బాబేజ్ 6. 100°C 7. 3 రంగులు 8. ఎవరెస్ట్ శిఖరం 9. జన గణ మన 10.గురు గ్రహం 11.తేనెటీగ 12. జూన్ 5న. 13.డా. బాబు రాజేంద్రప్రసాద్ 14 డా.ఎ.పి. జె. అబ్దుల్ కలాం




బి.పృథ్వీ, 9వ తరగతి, ప్రగతి బాలల సంఘం, రెడ్డి పల్లి.


1. నల్ల ఖండం అని దేనిని అంటారు.?
2. పక్షుల ఖండం అని దేనిని అంటారు.?
3. ఎక్కువగా టూరిస్టులు వచ్చే దేశం ఏది.?
4. కరేబియన్స్ అని ఎవరిని అంటారు.?
5. అతి పెద్ద ఖండం ఏది.?
6. అతి చిన్న మహా సముద్రం ఏది.?
7. గ్రద్ద ఏ దేశానికి జాతీయ పక్షి. ?
8 . భారతదేశం జాతీయ క్రీడ ఏది.?
9. ప్రపంచంలో అతిపెద్ద నది ఏది. ?

గణేష్ ఎనిమిదవ తరగతి
పావురం బాలల సంఘం

జవాబులు :1.ఆఫ్రికా 2.నార్త్ అమెరికా 3.ఫ్రాన్స్ 4.వెస్ట్ ఇండీస్ 5.ఆసియా 6. ఆర్కిటిక్ 7.యూ.ఎస్.ఏ 8.హాకీ 9.నైలు నది



హర్ష వర్ధన్,
9వ తరగతి,
ఆకాశం బాలల సంఘం,
చిన్నపరెడ్డిపల్లి



# చదువు ఎందుకు అవసరం?

ఒక గ్రామంలో సోహన్ అనే అబ్బాయి ఉండేవాడు. అతను ఐదవ తరగతి వరకు తన గ్రామంలోని పాఠశాలలో చదివాడు. కానీ ఆ తర్వాత ఆరవ తరగతిలో చేరాలంటే నగరానికి వెళ్లి చదవాలి.

సోహన్‌కు చదువుపై పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. పైగా కొత్త చోటుకు వెళ్లి చదవాలంటే భయం కూడా ఉండేది. అందుకే, "నేను ఇక చదవను. నాకు ఇలాంటి చదువు వద్దు!" అని మొండిగా చెప్పేవాడు.

అంతేకాకుండా, "నేను పెద్ద కులానికి చెందినవాడిని. నాకేం తక్కువ?" అని అహంకారంగా కూడా మాట్లాడేవాడు.

ఈ విషయం గమనించిన ఉపాధ్యాయులు ఒకరోజు అతడిని పిలిచి ప్రేమగా మందలించారు. చదువు ఎంత ముఖ్యమో వివరించారు. కానీ సోహన్ మాత్రం వారి మాటలను పట్టించుకోలేదు.

మరుసటి రోజు పాఠశాల ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయులు అతనితో,"చదవాలని నీకు ఆసక్తి లేకపోతే రేపటి నుంచి స్కూలుకు రావాల్సిన అవసరం లేదు. దాని గురించి టెన్షన్ పడకు" అని చెప్పారు.

ఆ తర్వాత అతడిని కూర్చోబెట్టి కొన్ని మంచి విషయాలు చెప్పారు. "సోహన్! గ్రంథాలయం అనేది జ్ఞానానికి నిలయం. అక్కడ ఎన్నో మంచి పుస్తకాలు ఉంటాయి. ఈ రోజుల్లో టెక్నాలజీ కూడా ఎంతో అభివృద్ధి చెందింది. చదువుకు ఉపయోగపడే ఎన్నో యాప్స్, వీడియోలు, పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. చదువు అనేది కేవలం మార్కులు తెచ్చుకోవడం కోసం కాదు. అది మనలో మంచి ఆలోచనలు, మానవత్వం, బాధ్యతను పెంచుతుంది. సమాజంలో అందరూ సమానమే. ఎవ్వరూ ఎక్కువా, తక్కువా కాదు" అని చెప్పారు.

ఉపాధ్యాయుల మాటలు విన్న సోహన్ చాలా ఆలోచించాడు. తనలో ఉన్న భయం, అహంకారం రెండూ తప్పని గ్రహించాడు. చదువు మనిషిని గొప్పవాడిని చేస్తుందని అర్థం చేసుకున్నాడు. ఇకపై బాగా చదవాలని నిర్ణయించుకున్నాడు.



రచన :
ఎం. అస్మిత, 9వ తరగతి,
చిలుక బాలల సంఘం,
గంగినేపల్లి.



# శాంతి కోసం

2026 సంవత్సరంలో ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో యుద్ధాలు జరుగుతున్నాయి. యుద్ధాల వల్ల ఎంతో మంది ప్రజలు, చిన్నపిల్లలు, కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ప్రపంచమంతా శాంతితో ఉండాలని అందరూ కోరుకుంటున్నారు.

ఈ రోజుల్లో కొంతమంది ప్రజలు భవిష్యత్తులో పెద్ద యుద్ధాలు జరుగుతాయేమో అని ఆందోళన చెందుతున్నారు. కానీ మనమంతా అలాంటి పరిస్థితులు రాకూడదని, దేశాల మధ్య స్నేహం, సహకారం పెరగాలని ఆశిద్దాం.



మరోవైపు, నేటి కాలంలో పిల్లలు, ముఖ్యంగా అమ్మాయిలు మరియు అబ్బాయిలు సెల్‌ఫోన్లలో సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అందులో Instagram వంటి యాప్స్ కూడా ఉన్నాయి. ఇవి ఉపయోగకరమైన విషయాలు నేర్పినా, వాటిని జాగ్రత్తగా మరియు పరిమితంగా ఉపయోగించడం చాలా ముఖ్యం.

యుద్ధాలు జరిగితే కేవలం మనుషులకే కాదు, పక్షులు, జంతువులు, చెట్లు, ప్రకృతి కూడా నష్టపోతాయి. అందుకే ప్రపంచంలో శాంతి ఉండటం చాలా అవసరం.




యుద్ధాల ప్రభావం వల్ల కొన్ని వస్తువుల ధరలు పెరగవచ్చు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ వంటి అవసరమైన వస్తువులు కొన్నిసార్లు ఆలస్యంగా అందుబాటులోకి రావచ్చు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.



అందుకే మనమంతా ఒక మంచి ప్రపంచాన్ని ఊహిద్దాం. దేశాలు యుద్ధాలు కాకుండా స్నేహంతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ప్రజలు సురక్షితంగా, సంతోషంగా జీవించాలి. పిల్లలు ప్రశాంతంగా చదువుకోవాలి. పక్షులు, జంతువులు స్వేచ్ఛగా జీవించాలి.

హెచ్. వైష్ణవి, 9వ తరగతి,
దొడగట్ట, నేతాజీ బాలల సంఘం.

# చిరిగిన గాలిపటం



ఒక చిన్న పట్టణంలో ప్రసాద్ అనే బాలుడు ఉండేవాడు. అతను చాలా తెలివైన విద్యార్థి. పుస్తకాలు, పతకాలు, బహుమతులతో అతని గది నిండిపోయి ఉండేది. అందరూ “ప్రసాద్ ఎప్పుడూ ఓడిపోడు!” అని చెప్పేవారు. ప్రసాద్ కూడా అదే నిజమని నమ్మేవాడు.

ఒక సంవత్సరం అత్యంత ముఖ్యమైన పరీక్ష కోసం అతను ఎంతో కష్టపడి చదివాడు. మంచి ఫలితం సాధించి కుటుంబాన్ని గర్వపడేలా చేయాలని కలలు కన్నాడు. కానీ ఫలితాలు వచ్చినప్పుడు అతని పేరు జాబితాలో లేదు. అతను పరీక్షలో విఫలమయ్యాడు.

ఆ తర్వాత ప్రసాద్ చాలా నిరాశ చెందాడు. ఆడుకోవడం మానేశాడు. స్నేహితులతో మాట్లాడడం కూడా తగ్గించాడు. “నేను పనికిరానివాడిని” అని బాధపడేవాడు.

ఒక సాయంత్రం తనకు ఇష్టమైన గాలిపటంతో కొండపైకి వెళ్లాడు. గాలిపటాన్ని ఎగరవేయగానే బలమైన గాలి వీచి అది చిరిగిపోయింది. దాన్ని చూసి ప్రసాద్ మరింత బాధపడ్డాడు.


అప్పుడే అక్కడికి వచ్చిన ఒక వృద్ధ గాలిపటాల తయారీదారుడు, “ఎందుకు ఏడుస్తున్నావు బాబూ?” అని అడిగాడు. ప్రసాద్ తన బాధ అంతా చెప్పాడు.

వృద్ధుడు చిరునవ్వుతో, “గాలిపటం గాలికి ఎదురుగా వీచినప్పుడే ఎత్తుకు ఎగురుతుంది. అలాగే కష్టాలు, అపజయాలు కూడా మనల్ని బలంగా మారుస్తాయి” అని చెప్పి చిరిగిన గాలిపటాన్ని బాగు చేసి ఇచ్చాడు.

ఆ మాటలు ప్రసాద్‌కు ధైర్యం ఇచ్చాయి. మరుసటి రోజు నుంచి అతను మళ్లీ చదవడం ప్రారంభించాడు. ఈసారి భయంతో కాదు, నేర్చుకోవాలనే ఆసక్తితో చదివాడు. కొన్ని నెలల తర్వాత మళ్లీ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడు.

ఆ రోజు తన పాత గాలిపటాన్ని ఆకాశంలోకి వదులుతూ ప్రసాద్ ఇలా అన్నాడు: “గాలిపటం చిరగకపోయి ఉంటే దాన్ని బాగు చేయడం నేర్చుకునేవాడిని కాదు. నేను ఓడిపోకపోయి ఉంటే బలంగా మారడం నేర్చుకునేవాడిని కాదు.”

ఆ తర్వాత ఎవరైనా పిల్లలు అపజయానికి భయపడితే, ప్రసాద్ తన గాలిపటాన్ని చూపించి, “చిరిగిన కల అంటే కథ ముగిసిందని కాదు; అది కొత్త ఆశకు ప్రారంభం” అని చెప్పేవాడు.



శ్రేయస్విని , ఆర్గానిక్ టీం ,
టింబక్టు కలెక్టివ్

# పువ్వుల్లో పువ్వులై



పువ్వుల్లో పువ్వులై, తారల్లో తారలై
చక్కని బాలలు మా మంచి బాలలు.
విరియాలి పువ్వులాగా, మెరవాలి చుక్కలాగా,
బంగారు బాలలు భారత భావి పౌరులు.

పువ్వుల్లో పువ్వులై...

ఐదేళ్లు నిండగానే బడికి మీరు రావాలి,
ఆటపాటలెన్నో ఆనందంగా నేర్వాలి.
తోటి పిల్లలతో మంచి స్నేహం చేయాలి,
ఆ స్నేహమే ఎప్పటికీ నిలవాలి.

పువ్వుల్లో పువ్వులై...

పుస్తకాలన్నీ మీరు పువ్వులాగా చూడాలి,
ఆ పుస్తకాలన్నీ శ్రద్ధగా చదవాలి.
సందేహాలు ఏమైనా వెంటనే అడగాలి,
అర్థమయ్యే వరకు మళ్లీ మళ్లీ అడగాలి.

పువ్వుల్లో పువ్వులై...

రచన: బి. అశోక్ , గానం: బి. లావణ్య ,
మొగ్గ వలెంటీర్ , చిగురు.

the timbaktu collective
life, we celebrate you

కింది కథ చదివి, కథకు అనుగుణంగా మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

# 10 రూపాయల విలువ

ఒక రోజు రాజు ఒక యువకుడిని పిలిచి రెండు 10 రూపాయల నోట్లు చూపిస్తూ, “ఇవి రెండూ ఒకేలా కనిపిస్తున్నాయి. కానీ వీటి విలువ ఎప్పుడూ ఒకేలా ఉంటుందా?” అని అడిగాడు.

యువకుడు వెంటనే, “అవును మహారాజా! రెండూ 10 రూపాయలే కదా!” అని సమాధానం చెప్పాడు.

రాజు చిరునవ్వుతో ఒక నోటును యువకుడికి ఇచ్చి, “దీనిని నీకు నచ్చినట్లు ఖర్చు చేయి” అన్నాడు. మరో 10 రూపాయల నోటును తన మంత్రి చేతికి ఇస్తూ, “దీనిని తెలివిగా ఉపయోగించు” అని చెప్పాడు.

యువకుడు ఆ డబ్బుతో తినుబండారాలు కొనుగోలు చేసి వెంటనే ఖర్చు చేశాడు. కానీ మంత్రి ఆ 10 రూపాయలను పొదుపు చేసి, ప్రతిరోజూ కొంత డబ్బు జోడిస్తూ కూడబెట్టాడు.కొన్ని నెలల తర్వాత ఆ డబ్బుతో చిన్న వ్యాపారం ప్రారంభించాడు.

కష్టపడి పనిచేసి మంచి ఆదాయం సంపాదించాడు.

కొంతకాలం తర్వాత రాజు ఇద్దరినీ పిలిచి, “ఇప్పుడు చెప్పండి, ఈ 10 రూపాయల విలువ ఎంత?” అని అడిగాడు.

యువకుడు తన తప్పు గ్రహించి, “మహారాజా, 10 రూపాయల విలువ దాని సంఖ్యలో కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తామనే దానిలో ఉంది. నేను ఖర్చు చేసిన 10 రూపాయలు అంతే. కానీ మంత్రి గారు ఉపయోగించిన 10 రూపాయలు మరింత సంపదను సృష్టించాయి” అని చెప్పాడు.

రాజు సంతోషించి, “డబ్బు చిన్నదైనా, సరైన ఆలోచనతో ఉపయోగిస్తే గొప్ప ఫలితాలు సాధించవచ్చు” అని అందరికీ బోధించాడు.

డబ్బు విలువ దాని మొత్తంలో కాదు; దాన్ని ఉపయోగించే ఉపయోగించే దానిలో ఉంటుంది. చిన్న అవకాశం కూడా పెద్ద విజయానికి పునాది కావచ్చు.

పి. అలివేలమ్మ

# చిన్న గెలిలియో – పెద్ద ఆలోచన!




చాలా సంవత్సరాల క్రితం ఇటలీలో గెలిలియో అనే ఒక బాలుడు ఉండేవాడు. అతనికి ఆటలు ఆడటం ఇష్టం. కానీ కొత్త కొత్త వస్తువులు తయారు చేయడం అంటే మరీ ఇష్టం!

ఖాళీ సమయం దొరికినప్పుడల్లా చిన్న యంత్రాలు, బొమ్మలు చేసేవాడు. "ఇది ఎలా పనిచేస్తుంది?" అని ప్రతి విషయాన్ని ఆసక్తిగా గమనించేవాడు.

ఒక రోజు గెలిలియో చర్చిలో కూర్చొని ఉన్నాడు. అప్పుడే పైకప్పు నుంచి వేలాడుతున్న పెద్ద దీపం గాలికి అటూ ఇటూ ఊగడం అతని కంటపడింది. అందరూ చూసి వెళ్లిపోయారు. కానీ గెలిలియో మాత్రం ఆలోచించాడు. "ఈ దీపం ఎందుకు ఇలా ఊగుతోంది?" అని తనలో తానే ప్రశ్నించుకున్నాడు.

అతను దీపాన్ని జాగ్రత్తగా గమనించాడు.తన గుండె చప్పుడుతో సమయాన్ని లెక్కించాడు. అప్పుడు ఒక ఆశ్చర్యకరమైన విషయం తెలుసుకున్నాడు! దీపం పెద్దగా ఊగినా, చిన్నగా ఊగినా ప్రతి ఊగుడుకూ పట్టే సమయం దాదాపు ఒకేలా ఉంది.

ఈ చిన్న ప్రశ్నే గెలిలియో జీవితాన్ని మార్చింది. పెద్దయ్యాక అతను టెలిస్కోప్ తయారు చేసి ఆకాశంలోని నక్షత్రాలు, గ్రహాల గురించి ఎన్నో కొత్త విషయాలను కనుగొన్నాడు. చిన్న ప్రశ్నలే పెద్ద ఆవిష్కరణలకు దారి తీస్తాయి. కాబట్టి ఎప్పుడూ ఆసక్తిగా గమనించండి, ప్రశ్నలు అడగండి, కొత్త విషయాలు నేర్చుకోండి. ఎవరికీ తెలియదు... మీ చిన్న ఆలోచనే రేపటి గొప్ప ఆవిష్కరణ కావచ్చు!

రచన: చిగురు .

## బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.



...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

...........................................

# How to grow! ఎలా పెరుగుతాయి!

First, we must dig a small hole in the fertile soil with our spade. The soil should be loose and ready to receive the plant.



ముందుగా, మన గునపంతో సారవంతమైన మట్టిలో ఒక చిన్న గుంత తవ్వాలి. మొక్కను నాటడానికి మట్టి సిద్ధంగా ఉండాలి.

Next, place the delicate sapling gently into the hole, making sure its roots are safe. Now, pat the soil firmly around its base so it stands tall.



తరువాత, చిన్న మొక్కను నెమ్మదిగా గుంతలో ఉంచి, వేళ్లు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఇప్పుడు, అది నిటారుగా నిలబడేలా దాని చుట్టూ మట్టిని గట్టిగా నొక్కాలి.

Then, using a watering can, carefully pour water directly onto the soil at the base of the plant. It helps the roots to absorb water easily.



ఆపై, డబ్బాతో నీటిని మొక్క మొదట్లో మట్టిపై జాగ్రత్తగా పోయాలి. వేళ్లు నీటిని పీల్చుకోవడానికి ఇది చాలా ముఖ్యం.

With patience and care, sapling will grow into a big tree that provides sweet and delicious fruits.



ఓపికగా మరియు శ్రద్ధగా చూసుకుంటే, మొక్క పెద్ద చెట్టుగా మారి తీయని పండ్లను ఇస్తుంది. అప్పుడు మనము రుచికరమైన పండ్లను పొందవచ్చు .

కింది లాజికల్ రీజనింగ్ చదివి, ఆలోచించి సరైన దానిని ఎంపిక చేద్దాం!
మీకు తెలియని వాటిని అడిగి తెలుసుకుందాం, అలానే వదిలేయకూడదు.



Logical Reasoning

# లాజికల్ రీజనింగ్

1) అ, ఋ, ఎ, ఓ, క ఇందులో అచ్చు కానిది ఏది?
అ) ఎ ఆ) ఋ ఇ) క ఈ) అ

2) రేయి, చీకటి, మబ్బు, పగలు ఇందులో రాత్రికి సంబంధం లేని పదాన్ని గుర్తించండి.
అ) పగలు ఆ) రేయి ఇ) మబ్బు ఈ) చీకటి

3) కింది వాటిలో ఆకాశంలో ఎగరగలిగే వాటిని గుర్తించండి.
అ) పక్షులు ఆ) జంతువులు
ఇ) విమానం ఈ) రాకెట్

4) 1, 0, 5 మరియు 7 అంకెలు ఉపయోగించి ఏర్పడే అతిపెద్ద నాలుగు అంకెల సంఖ్య ఎంత?
అ) 1057 ఆ) 1075 ఇ) 5017 ఈ) 7510

5) 10, 20, 25, 30, 40 ఇందులో సరిసంఖ్య కాని దానిని గుర్తించండి.
అ) 10 ఆ) 20 ఇ) 25 ఈ) 40

6) కింది వాటిలో 5 యొక్క గుణిజం కాని దానిని గుర్తించండి.
అ) 25 ఆ) 24 ఇ) 30 ఈ) 35

7) 'రైతు' అనే పదాన్ని గుర్తించండి.
అ) రైతు ఆ) ఉపాధ్యాయుడు
ఇ) వైద్యుడు ఈ) న్యాయవాది

8) 'ధర' అనే పదానికి అర్థాన్ని రాయండి.
అ) ఐస్ (Ice) ఆ) రైస్ (Rice)
ఇ) ప్రైస్ (Pice) ఈ) రాట్ (Rat)

9) ఒకే విధమైన ఉచ్చారణ లేదా ఒకే అంత్యప్రాస (Rhyming) ఉన్న పదాల జంటను గుర్తించండి.
అ) Sun - Run ఆ) Gun - Man
ఇ) Fun - Fan ఈ) Hot - Cold

10) ఇందులో జంతువు కాని దానిని రాయండి.
అ) కుక్క ఆ) పిల్లి ఇ) సింహం ఈ) టమోటా

11) ఇందులో వేరుగా ఉన్న దాన్ని గుర్తించండి.
అ) రాయడం ఆ) చదవడం
ఇ) వినడం ఈ) నడవడం

12) లీపు సంవత్సరం కానిది ఏది?
అ) 2020 ఆ) 2024
ఇ) 2023 ఈ) 2016


13) మనిషికి పేరులాగా ఉండే జంతువు ఏది?
అ) పులి ఆ) సింహం ఇ) ఎలుగుబంటి ఈ) నక్క

14) లీపు సంవత్సరంలో ఉండే మొత్తం రోజుల సంఖ్య ఎంత?
అ) 365 ఆ) 366 ఇ) 367 ఈ) 368





# ఇంగ్లీష్ నేర్చుకుందాం!




My dad is a farmer. He is 42 years old. He has black hair. He is very strong. He likes spending time with me. We usually go to the farm together.

He often gives me a shoulder ride. Sometimes, we do small chores together on the farm, like watering the crops and picking fruits and vegetables.

We also play under a big tree on the farm. He is a great father. I love him very much.

**కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి**

## Fill in the blanks with correct verbs.

1. My dad _____ (is / are) a farmer.
2. He _____ (has / have) black hair.
3. He _____ (like / likes) spending time with me.
4. We usually _____ (go / goes) to the farm together.
5. He often _____ (give / gives) me a shoulder ride.

## Answer the following questions


1. What does my dad do? __________
2. How old is he? ______
3. Where do we usually go together? ____________



రచన: యామిని ,
అసోసియేట్, చిగురు టీం.



కె.మధుప్రియ, 6వ తరగతి,
కలిపి చిలుక బాలల సంఘం



అంకిత, గోపల్ కృష్ణ గోఖలే బాలల సంఘం, రామగిరి



వి. రషిత, 4వ తరగతి,
తాబేలు బాలల సంఘం, శేషాపురం




కె.అక్షిత 2వ తరగతి



యు.తనుశ్రీ.
4వ తరగతి
ప్రకృతి బాలల
సంఘం .
రొద్దం మండలం



చమన్ కుమార్, 3వ తరగతి,
భూమతబాలల సంఘం
నాగలూరు



ఎస్. సబ్రిన్ ,4వ తరగతి,
నక్షత్ర బాలల సంఘం, పెనుకొండ



హర్ష వర్ధన్ , 9వ తరగతి, ఆకాశం బాలల సంఘం.
యు.మనోజ్.7వ తరగతి, రవి చెట్టు బాలల సంఘం.
సుబ్బ రాయని పలి



సి.హేమశ్రీ
5వ తరగతి
చిన్నపల్లి
సింహం బాలల
సంఘం



ఆకాశం బాలల సంఘం పిల్లలు,
చిన్నప రెడ్డి బాలల సంఘం, సి.కే పల్లి




రోహిత్,3వ తరగతి,
నేలతల్లిబాలల సంఘం,
ఆడదాకులపల్లి.



మైత్రి 2వ తరగతి




ఉదయ్ కుమార్.
6వ తరగతి .
మహాత్మా గాంధీ బాలల సంఘం .
కలిపి




దివ్య, 6వ తరగతి ,చంద్రగిరి,
జాజి పువ్వు బాలల సంఘం



ఇ.మాదవి, 9వ తరగతి, రామగిరి



యం.మహీధర నాయక్, 10వతరగతి.
సుద్దకుంటపల్లి.




భవిత,8వ తరగతి, చంద్రగిరి,
జాజి పువ్వు బాలల సంఘం



కె .ధనుష్



నవదీప్,4వ తరగతి, శాంతి బాలల సంఘం,లోచర్ల




జి.మోక్షజ్ఞ, 10వ తరగతి,
గోపాలకృష్ణ గోఖలే బాలల సంఘం



లీలా బాయ్,5వ తరగతి,
పాలపుంత బాలల సంఘం,జి.పి.తాండా




యం. పుష్పలత, గొల్లపల్లి ,
గులాబి బాలల సంఘం,
పెనుగొండ మండలం.



ఇ.జ్ఞానశ్రీ,
5వ తరగతి
బృందావన
బాలల సంఘం
రొద్దం మండలం



డి.యశోసాగర్
8వ తరగతి
మునిమడుగు





# పావని

అనగనగా ఒక ఊరిలో పావని అనే అమ్మాయి ఉండేది. ఆమెకు చదువుకోవడం అంటే చాలా ఇష్టం. కానీ ఇంట్లో వాళ్లకు ఆమెను ఎక్కువగా చదివించాలనే ఆసక్తి ఉండేది కాదు. అయినప్పటికీ పావని తన లక్ష్యాన్ని వదలకుండా శ్రద్ధగా చదువుకుంటూ ఉండేది.

ఒకరోజు వారి ఇంటికి కొందరు బంధువులు వచ్చారు. వారు పావని తల్లితో మాట్లాడుతూ, "పావనికి పెళ్లి చేద్దాం. మంచి సంబంధం వచ్చింది" అన్నారు. అది విన్న పావని ధైర్యంగా ముందుకు వచ్చి, "నాకు ఇప్పుడే పెళ్లి వద్దు. నేను ఇంకా చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించాలనుకుంటున్నాను" అని తన మనసులోని మాటను చెప్పింది.

ఆమె మాటలు విన్నా, కొందరు బంధువులు ఆమెను ఒప్పించడానికి ప్రయత్నించారు. కానీ పావని తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

ఆ రోజు నుంచి ఆమె మరింత కష్టపడి చదవడం ప్రారంభించింది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. అయినా కొందరు బంధువులు, "ఇప్పుడైనా పెళ్లి చేద్దాం" అన్నారు.

అప్పుడు పావని తన తల్లితో,
"అమ్మా! నేను ఇంకా పై చదువులు చదువుకోవాలనుకుంటున్నాను. నా కలలను నిజం చేసుకోవాలనుకుంటున్నాను" అని ప్రేమగా చెప్పింది.

కూతురి పట్టుదల, ఆత్మవిశ్వాసం చూసి ఆమె తల్లి కూడా సంతోషంగా అంగీకరించింది. పావని అలాగే శ్రద్ధగా చదువుకుని ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఆ తర్వాత డిగ్రీ కూడా విజయవంతంగా పూర్తిచేసింది. ఆమె ప్రతిభను చూసి కుటుంబ సభ్యులందరూ ఎంతో గర్వపడ్డారు.

చదువు పూర్తయిన కొద్ది రోజుల్లోనే ఆమెకు మంచి ఉద్యోగం వచ్చింది.అప్పుడు పావని తన తల్లితో, బంధువులతో ఇలా అంది.
"నేను చదవడం వలన ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నాను. చిన్న వయసులోనే పెళ్లి జరిగి ఉంటే నా చదువు మధ్యలోనే ఆగిపోయేది. కానీ ఇప్పుడు నేను నా కాళ్లపై నేను నిలబడ్డాను. చదువే నాకు ఆత్మవిశ్వాసం ఇచ్చింది, మంచి భవిష్యత్తును అందించింది."

పావని మాటలు విన్న అందరూ చాలా ఆనందించారు. ఆమె పట్టుదలే ఆమె విజయానికి కారణమని గుర్తించారు.

ఎన్. మౌనిక, 8వ తరగతి, బృందావన బాలల సంఘం,
ఎల్ జి బి నగర్.












చిరునామ : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
8374843284

Scan for more issues

మరిన్ని సంచికల కోసం స్కాన్ చేయండి.

the timbaktu collective

life, we celebrate you